## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ**

**పోస్టులు:** టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు
**ఖాళీలు:** 52
**అర్హత, వయసు:** ఆయా పోస్టులను అనుసరించి ప్రకటనలో తెలిపిన విధంగా (వర్సిటీ నిబంధనల ప్రకారం అన్ని పోస్టులకు ఉర్దూ పరిజ్ఞానం ఉండాలి)
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్
**దరఖాస్తు ఫీజు:** మోడల్ స్కూల్ టీచర్ పోస్టులకు రూ.300, మిగిలిన పోస్టులకు రూ.500
**చివరి తేది:** 28.02.2018
http://www.manuu.ac.in/

**చిత్తరంజన్ నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా**

**పోస్టు:** స్టాఫ్ నర్సు, వార్డ్ మాస్టర్
**ఖాళీలు:** 28
**అర్హత:** స్టాఫ్ నర్సు పోస్టుకు పదోతరగతితో పాటు జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీలో సర్టిఫికెట్. స్టేట్ నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్టరై ఉండాలి. వార్డ్ మాస్టర్ పోస్టులకు డిగ్రీ లేదా ఇంటర్‌తో పాటు 3 సంవత్సరాల క్లరికల్ అనుభవం లేదా పదోతరగతితో పాటు 5 సంవత్సరాల క్లరికల్ అనుభవం ఉండాలి.
**వయసు:** 30 సంవత్సరాలకు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష ద్వారా.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్
**చివరి తేది:** 19.02.2018
**వెబ్‌సైట్:** http://cnci.org.in/

### వాక్ - ఇన్స్

**ఇండియన్ వెటర్నరీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, యూపీ**

**పోస్టు:** యంగ్ ప్రొఫెషనల్ - 2
**ఖాళీలు:** 01 **వేతనం:** రూ.25,000
**అర్హత:** లైఫ్ సైన్సెస్‌లో పీజీ ఉత్తీర్ణత. సంబంధిత రంగంలో అనుభవం ఉండాలి. **వయసు:** 21 - 45 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ తేది:** 12.02.2018 **వేదిక:** ఐవీఆర్ఐ, ఇజత్ నగర్, యూపీ.
**వెబ్‌సైట్:** http://ivri.nic.in/

**పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.**

# ఐఐటీ ఖరగ్‌పూర్‌లో న్యాయవిద్య



ఐఐటీలంటే ఇంజినీరింగ్‌లో యూజీ, పీజీ కోర్సులుంటాయని మనందరికీ తెలిసిందే. అయితే ఐఐటీ ఖరగ్‌పూర్ మాత్రం మిగిలిన వాటితో పోల్చితే కొన్ని విభిన్న కోర్సులను అందిస్తోంది. వాటిలో ఎల్ఎల్‌బీ ఒకటి. తాజాగా ఈ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి ప్రకటన విడుదలచేసింది.

### ఎల్ఎల్‌బీ

ఎల్ఎల్‌బీలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీరైట్స్ మూడేళ్ల లా కోర్సును రెసిడెన్షియల్ విధానంలో ఐఐటీ ఖరగ్‌పూర్ అందిస్తోంది. మొత్తం 6 సెమిస్టర్లు ఉంటాయి.

**అర్హత:** ప్రథమ శ్రేణి మార్కులతో ఇంజినీరింగ్ / మెడిసిన్‌లో బ్యాచ్‌లర్ డిగ్రీ లేదా పీజీలో ప్రథమ శ్రేణి మార్కులతో సైన్స్ / ఫార్మసీ డిగ్రీ లేదా ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏతోపాటు ఇంజినీరింగ్ / మెడిసిన్‌లో యూజీ లేదా సైన్స్/ ఫార్మసీలో పీజీ ఉత్తీర్ణత.

పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు.

రాతపరీక్ష ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. ఇందులో ఇంగ్లిష్ 60, లాజికల్ రీజనింగ్ 20, మ్యాథమెటికల్ ఎబిలిటీ 15, బేసిక్ సైన్స్ (కెమిస్ట్రీ, ఫిజిక్స్, లైఫ్ సైన్సెస్) 35, లీగల్ ఆప్టిట్యూడ్ 70 మార్కులకు ఉంటాయి. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో ఇస్తారు.

### ఎల్ఎల్ఎం

**అర్హత:** మూడేళ్ల లేదా అయిదేళ్ల ఎల్ఎల్‌బీ లేదా బీఎల్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత.

రాత పరీక్షలో లీగల్ ఆప్టిట్యూడ్ నుంచి 120 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటాయి.

రెండు కోర్సులకూ ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.2500; ఎస్సీ, ఎస్టీలకు రూ.1250 ఫీజుగా నిర్ణయించారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ జనవరి 22 నుంచి ప్రారంభమైంది. మార్చి 28తో గడువు ముగుస్తుంది. ఏప్రిల్ 29న (ఉదయం 10 నుంచి 12 వరకు) రాత పరీక్ష జరుగుతుంది. తెలుగు రాష్ట్రాల అభ్యర్థుల కోసం విశాఖపట్నం, హైదరాబాద్‌ల్లో పరీక్ష నిర్వహిస్తారు.

http://www.iitkgp.ac.in/law
http://www.iitkgp.ac.in/llm



యూపీఎస్‌సీ మార్గనిర్దేశకత్వంలో తెలుగు రాష్ట్రాల సర్వీస్ కమిషన్లు గ్రూప్-I, 2 సిలబస్, పరీక్షా విధానాలను మారుస్తున్నాయి. వాటిపై పూర్తి స్పష్టత వచ్చేవరకూ అభ్యర్థులు సమయం వృథా చేయటం నష్టదాయకం. అందుకే ప్రతిపాదిత మార్పులను గమనిస్తూనే... ఈలోపు ఏ అంశాలు అధ్యయనం చేయాలో గ్రహించటం తప్పనిసరి. అందుకు ఉపకరించే విశ్లేషణ ఇదిగో!

# మార్పులొస్తున్నాయ్ మారాలి అధ్యయనం



కొడాలి భవానీ శంకర్

పరీక్షా విధానంలో మార్పులు వస్తున్నప్పుడు వాటిని శ్రద్ధగా గమనించి, ఆకళింపు చేసుకోవడం కార్యసాధకుల లక్షణం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని గ్రూప్స్ ఆశావహుల కర్తవ్యమిదే! రెండు పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ప్రతిపాదిస్తున్న మార్పుల లక్ష్యం- సిలబస్‌లో 'హేతుబద్ధత'ను పెంచడం. అలాగే సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఎక్కువమంది తెలుగువారు ఎంపికయ్యే అవకాశాలను కూడా మెరుగుపరచడం.

### ముఖ్యమైన మార్పులు

◆ ప్రిలిమినరీలో ఒక జనరల్‌స్టడీస్ పేపర్ బదులు రెండు జనరల్‌స్టడీస్ పేపర్లు ◆ మెయిన్స్ స్కోరులో తెలుగు, ఇంగ్లిష్ భాషల మార్కులు అంతర్భాగం ◆ మెయిన్స్ రాతపరీక్ష మార్కులు 900 ◆ ఇంటర్వ్యూ మార్కులు 100 ◆ ఉమ్మడి పాఠ్యప్రణాళిక వల్ల సివిల్స్ ఆశావహులకు మార్గం సుగమం ◆ సిలబస్ అంశాల లోతైన అధ్యయనం తప్పనిసరి.

**ప్రతిపాదిత పరీక్షా విధానం**

| అంశం | సమయం | మార్కులు |
|---|---|---|
| **ప్రిలిమ్స్** | | |
| జనరల్ స్టడీస్-1 | 2 గం. | 200 |
| జనరల్ స్టడీస్-2 | 2 గం. | 200 |
| **మెయిన్స్** | | |
| ప్రాంతీయ భాష | 3 గం. | 150 |
| ఆంగ్లభాష | 3 గం. | 150 |
| వ్యాసరచన | 3 గం. | 150 |
| జనరల్ స్టడీస్-1 | 3 గం. | 150 |
| జనరల్ స్టడీస్-2 | 3 గం. | 150 |
| జనరల్ స్టడీస్-3 | 3 గం. | 150 |
| **ఇంటర్వ్యూ** | | 100 |

వెలువడుతున్న వార్తల ప్రకారం... రెండు రాష్ట్రాల పరీక్షా విధానంలో నిర్మాణపరంగా ఎటువంటి మార్పులూ లేవు. స్థానిక చరిత్ర, ప్రాంతీయ భౌగోళిక, ప్రాంతీయ ఆర్థిక అంశాల్లో మాత్రం భిన్నత్వం కనిపిస్తుంది. ఫలితంగా రెండు రాష్ట్రాల్లోనూ అభ్యర్థులు తమ అవకాశాలను పరీక్షించుకోవచ్చు. ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ... ఇలా పాతవిధానాన్నే ప్రతిపాదించారు. అయితే ప్రిలిమినరీ పరీక్షలో రెండు జనరల్ స్టడీస్ పేపర్లు తేవడం గమనార్హం. ఈ రెండు పేపర్లు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 200 మార్కులు. ప్రతి పేపర్‌కూ 2 గంటల పరీక్ష వ్యవధి ఉంటుంది.

ప్రాథమికంగా అందుతున్న సమాచారాన్నిబట్టి-

■ ప్రిలిమినరీ మొదటి పేపర్‌లో భారతదేశ చరిత్ర, సంస్కృతి వారసత్వం, భారత రాజ్యాంగం, సామాజిక న్యాయం, అంతర్జాతీయ సంబంధాలు, సాధారణ మానసిక సామర్థ్యాలు ఉండే అవకాశం కనిపిస్తోంది.

■ ప్రిలిమినరీ రెండో పేపర్‌లో భారత ఆర్థికవ్యవస్థ, భారత భౌగోళికాంశాలు, శాస్త్రసాంకేతికత, వర్తమానాంశాలు 50 మార్కుల చొప్పున ఉండొచ్చు.

### నిడివి, లోతు పెరిగాయి

గత ప్రిలిమినరీలో ఉన్న సిలబస్ అంశాల కొనసాగింపే ఇది. కాకపోతే రెండు పేపర్లుగా విభజించడం వల్ల చదవాల్సిన నిడివీ, లోతూ బాగా పెరిగాయని చెప్పవచ్చు. అందువల్ల గత గ్రూప్-1కి తయారైన అభ్యర్థులు కొత్తగా 'భారం' పడిందని భావించాల్సిన అవసరం లేదు. అయితే ప్రతి విభాగం 50 మార్కుల ప్రాధాన్యాన్ని కలిగివుండే పరిస్థితి కనిపిస్తోంది. కాబట్టి, ఇప్పటి నుంచే ఆరు విభాగాలు (మానసిక సామర్థ్యాలు, వర్తమానాంశాలు తప్ప) పాఠశాల పుస్తకాల ఆధారంగా చదివితే సరైన మార్గంలో తయారయ్యేందుకు అవకాశాలు పెరుగుతాయి.

గత ప్రిలిమినరీ సిలబస్‌గా ఉన్న విపత్తు నిర్వహణను జాగ్రఫీలో భాగంగా చేశారు. 'పర్యావరణ' విభాగాన్ని శాస్త్ర సాంకేతికతతో కలిపారు. అందువల్ల సీనియర్ అభ్యర్థులు మరింత సమయం అందుబాటులోకి వచ్చిందని భావించి, సద్వినియోగం చేసుకోవాలి. ఇది లక్ష్యసాధనలో భాగమే.

ప్రిలిమినరీ నుంచి మెయిన్స్‌కి 1:15 నిష్పత్తిలో ఎంపిక చేసే అవకాశం ఉంది. కాబట్టి, సిలబస్ నిర్దిష్టంగా కమిషన్ ద్వారా వెలువడేవరకూ సమయం వృథా కాకుండా ఈ రెండు పేపర్ల జనరల్ స్టడీస్ అంశాలే అధ్యయనంలో ప్రధానంగా పెట్టుకోవాలి. అప్పుడే మెయిన్స్‌కు ఎంపిక అవుతారు. పైగా రోస్టర్ వారీగా ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు ఎంపిక జరుగుతుంది. ఒకరకంగా ప్రిలిమ్స్ గట్టెక్కడమే ప్రధాన అవరోధమని గుర్తించి మరింత శ్రమపడాల్సి ఉంటుంది.

### మెయిన్స్ వెయిటేజీల్లో మార్పు

మెయిన్స్ ప్రతిపాదిత సిలబస్‌లో గత సిలబస్ అంశాలనే కొనసాగించారు. అయితే గతంలో ఇచ్చిన వెయిటేజీల్లో మార్పు పెద్దఎత్తున కనిపిస్తోంది. ఎకానమీ 150 మార్కులు, శాస్త్ర- సాంకేతికత 150 మార్కులు, డేటా ఇంటర్‌ప్రిటేషన్ 150 మార్కులకు ఉండేవి. ప్రతిపాదిత సిలబస్‌లో వ్యాసరచనతో పాటు జనరల్ స్టడీస్‌కు చెందిన మెయిన్స్ 3 పేపర్లు ఉంటాయి. జీఎస్‌లో మొత్తం 9 ఉప విభాగాలను పేర్కొన్నారు. అందులో ఎకానమీ, శాస్త్ర సాంకేతికతలను 50 మార్కులకే పరిమితం చేశారు. డేటా ఇంటర్‌ప్రిటేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఈ సిలబస్ విధానంలో ప్రాంతీయ ఆర్థికవ్యవస్థ, ప్రాంతీయ సాంస్కృతిక చరిత్ర ఎంత వెయిటేజి పొందుతాయనేది వేచిచూడాల్సిన విషయం. భారతదేశ చరిత్ర-సంస్కృతి, భారత రాజ్యాంగం, ప్రభుత్వ పాలనాంశాలు, గవర్నెన్స్ లాంటి అంశాలు ప్రాధాన్యాన్ని పొందే అవకాశం కనిపిస్తోంది. వర్తమానాంశాలను గతంలో ఒక వ్యాసం రూపేణా మాత్రమే పరిశీలించేవారు. ఇప్పుడు వ్యాసంతోపాటు మరో 50 మార్కుల కేటాయింపు పేపర్-3 (జనరల్‌స్టడీస్)లో భాగంగా జరిగింది. ప్రతిపాదిత సిలబస్‌లో తెలుగు, ఇంగ్లిష్ 150 మార్కుల చొప్పున రెండు పేపర్లుగా ఇచ్చారు. 'భాష' అంశాలకే అవకాశం ఉంది కాబట్టి సాహిత్యానికి ప్రాధాన్యం లేదు. ఒకరకంగా అభ్యర్థులు తమ సన్నద్ధతను హేతుబద్ధ అంశాలకే పరిమితం చేసుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో చదివినవారు తెలుగులో కొంత ఇబ్బందిని ఎదుర్కోవచ్చు. గ్రామీణ తెలుగు మాధ్యమ అభ్యర్థులకు ఆంగ్లభాష అధ్యయనంలో ఇబ్బంది ఎదురయ్యే అవకాశం స్పష్టంగా ఉంది. పైగా ఈ రెండు పేపర్లను అంతిమ ఫలితాన్ని నిర్దేశించే మార్కులుగా పరిగణిస్తున్నారు. ఒకరకంగా సరైన ప్రణాళిక, సన్నద్ధత లేకపోతే గట్టెక్కడం కష్టమే. జాగరూకతతో వ్యవహరించాలి. లేదంటే ఆశలు తలకిందులవుతాయి.

### ఏమిటి కర్తవ్యం ?

పోటీపరీక్షల్లో నిరంతర సాధనే విజయ సోపానం. పైగా ఉమ్మడి సిలబస్ విధానం వల్ల సివిల్స్ అభ్యర్థుల నుంచి బలమైన పోటీ ఏర్పడుతుంది. దీనికి తోడు రుణాత్మక మార్కులు, 1:15 నిష్పత్తిలో వడపోత మొదలైనవాటి కారణంగా ప్రతి దశా ఒక యుద్ధం లాంటిదే. అందువల్ల సిలబస్, నోటిఫికేషన్లపై స్పష్టత వచ్చేవరకూ ఈ కింది అంశాల అధ్యయనం తప్పనిసరి.

■ ఏడు నుంచి పదో తరగతి వరకు ఉన్న పాఠ్య పుస్తకాల్లోని సాంఘిక శాస్త్ర, సామాన్యశాస్త్ర అంశాలను 'అనువర్తిత' కోణంలో అధ్యయనం చేయాలి. ఆంగ్లమాధ్యమ అభ్యర్థులు సీబీఎస్ఈ సిలబస్‌ను+2 వరకూ చదవాలి.

■ ప్రతిరోజూ కనీసం రెండు గంటలైనా దినపత్రికల్లోని వివిధ అంశాలను అర్థం చేసుకోవడానికి చదవాలి. ఇందులో ఆర్థిక, రాజ్యాంగ, శాస్త్ర సాంకేతిక, సామాజిక అంశాలకు ప్రాధాన్యమివ్వాలి. దినపత్రికల అధ్యయనంలో తొలిరోజుల్లో ఎక్కువ సమయం పడుతుందనే ఆందోళన వద్దు. కాలం గడిచేకొద్దీ వెచ్చించాల్సిన సమయం దానికదే తగ్గుతుంది. ఎడిటోరియల్ పేజీ కథనాలు తొలిరోజుల్లో కొద్దిగా ఇబ్బంది పెడతాయి. కానీ తరువాత బాగా పట్టు దొరుకుతుంది.

■ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యోజన లాంటి మాసపత్రికలు గత ఆరు నెలల్లో ప్రచురితమైనవాటిని చదవడానికి తగిన సమయం కూడా ఇదే.

■ అంబేడ్కర్, ఆంధ్ర, ఉస్మానియా మొదలైన విశ్వవిద్యాలయాల సిలబస్ పుస్తకాలను చదవడానికి కూడా తరుణమిదే.

■ అంశాలవారీగా సొంత నోట్సు తయారీని కూడా ఇదే సందర్భంలో ప్రారంభించవచ్చు. ముఖ్యంగా భావవ్యక్తీకరణకు ప్రాధాన్యమున్న గ్రూప్-1 లాంటి పరీక్షలో సొంతంగా నోట్సు తయారు చేసుకోవడం ద్వారా వ్యక్తీకరణ శక్తి మెరుగవుతుంది. పదజాల వినియోగం కూడా పెరుగుతుంది.

■ ప్రస్తుత ప్రతిపాదిత సిలబస్‌లో ప్రశ్నలకు సమాధానాల నిడివీ, మార్కుల కేటాయింపూ స్పష్టంగా ఉంది. కాబట్టి, నిడివికి తగిన రీతిలో సమాధానం రాస్తేనే అధిక మార్కులు పొందే అవకాశం ఉంది. ఇలా నిడివికి తగిన సమాధానం సరైన రీతిలో రాయాలంటే అభ్యాసం ఒక్కటే మార్గం!

■ మూసధోరణి సమాధానాలు ఇస్తే మార్కులు పడవు. అందువల్ల సొంత శైలి అలవరచుకుంటే మార్కుల సాధన సులభం అవుతుంది.

# ఖాళీల భర్తీకి కదిలింది దిల్లీ మెట్రో!

**ప్రయాణికులను అత్యంత సౌకర్యవంతంగా గమ్యస్థానాలకు చేర్చడానికి ప్రపంచస్థాయి సేవలను అందిస్తోంది దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్. దాదాపు 230 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌తో, 170పైగా స్టేషన్లతో నిత్యం రద్దీగా, ప్రయాణికుల రక్షణ ధ్యేయంగా వేలాదిమంది ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే విభాగం ఇప్పుడు పలు విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించింది. ఆధునిక పట్టణ రవాణా వ్యవస్థలో భాగస్వాములు కావాలనుకునే వారందరికీ ఇదో మంచి అవకాశం.**



కేంద్రం, దిల్లీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (డీఎంఆర్‌సీఎల్) వివిధ విభాగాల్లోని ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 1896 ఖాళీలు ఉన్నాయి. నియామక ప్రక్రియలో కంప్యూటర్ బేస్డ్ పరీక్ష, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టులు ఉన్నాయి.

**ఖాళీలు - అర్హతలు**

**1) రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు (అసిస్టెంట్ మేనేజర్)**
**మొత్తం ఖాళీలు:** 49 (వీటిలో ఎలక్ట్రికల్ 21, ఎస్ అండ్ టీ 12, ఆపరేషన్స్ 8, ఫైర్ 2, స్టోర్స్ 2, ఎన్విరాన్‌మెంట్ 1, ఐటీ 3 ఖాళీలు ఉన్నాయి)
**అర్హత:** సంబంధిత బ్రాంచీల్లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ/ ఎంఎస్సీ ఉత్తీర్ణత సాధించాలి. అలాగే గేట్ - 2017 స్కోరు తప్పనిసరి. **వేతన శ్రేణి:** రూ.20600 - 46500

**2) రెగ్యులర్ నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు**
**మొత్తం ఖాళీలు:** 1523
**ఎ) జూనియర్ ఇంజినీర్:** 440 (ఇందులో ఎలక్ట్రికల్ విభాగంలో 192, ఎలక్ట్రానిక్స్ 135, మెకానికల్ 87, సివిల్ 24, ఎన్విరాన్‌మెంట్ 2 పోస్టులు ఉన్నాయి)
**అర్హత:** సంబంధిత బ్రాంచీల్లో ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత.
**బి) అసిస్టెంట్ ప్రోగ్రామర్:** 09
**అర్హత:** ఇంజినీరింగ్ డిప్లొమా/ బీసీఏ/ బీఎస్సీ ఐటీ ఉత్తీర్ణత.
**సి) లీగల్ అసిస్టెంట్:** 04 **అర్హత:** ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణత.
**డి) ఫైర్ ఇన్‌స్పెక్టర్:** 10
**అర్హత:** బీఎస్సీతో పాటు ఫైర్ సేఫ్టీ కోర్సులో ఉత్తీర్ణత.
**ఇ) లైబ్రేరియన్:** 02
**అర్హత:** బీఎల్ఐఎస్సీ ఉత్తీర్ణత. ఎంఎల్ఐఎస్సీ/ బీఈడీ/ పీజీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
**వేతన శ్రేణి:** పై అన్ని పోస్టులకు రూ. 14,000 - 26950
**ఎఫ్) మెయింటెయినర్:** 1058 (ఇందులో 317 ఎలక్ట్రీషియన్, 530 ఎలక్ట్రానిక్ మెకానిక్, 33 రెఫ్రిజిరేటర్ అండ్ ఏసీ మెకానిక్, 178 ఫిట్టర్ ఖాళీలు ఉన్నాయి)
**అర్హత:** సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణత.
**వేతన శ్రేణి:** రూ. 10170 - 18500

**3) కాంట్రాక్ట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు (అసిస్టెంట్ మేనేజర్)**
మొత్తం ఖాళీలు: 92 (వీటిలో ఎలక్ట్రికల్ 25, ఎస్ అండ్ టీ 22, సివిల్ 44, అలైన్‌మెంట్ డిజైన్ 1 ఖాళీలు ఉన్నాయి)
**అర్హత:** సంబంధిత బ్రాంచీల్లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ/ ఎంఎస్సీ ఉత్తీర్ణత. గేట్ - 2017 స్కోరు కార్డు ఉండాలి.
**వేతన శ్రేణి:** రూ.20600 - 46500

**4) కాంట్రాక్ట్ నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు**
**మొత్తం ఖాళీలు:** 232 **ఎ) జూనియర్ ఇంజినీర్:** 205 (ఎలక్ట్రికల్ 7, ఎలక్ట్రానిక్స్ 102, సివిల్ 96 ఖాళీలు ఉన్నాయి)
**అర్హత:** సంబంధిత బ్రాంచీల్లో ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత.
**వేతన శ్రేణి:** రూ. 14,000 - 26950
**బి) ఆఫీస్ అసిస్టెంట్:** 14 **అర్హత:** బీఏ/ బీఎస్సీ/ బీకామ్ ఉత్తీర్ణత. **సి) స్టోర్ అసిస్టెంట్:** 13
**అర్హత:** ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ సివిల్‌బ్రాంచీల్లో ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత.
**వేతనం:** ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైన వారికి ప్రతి నెల రూ. 45,000 కన్సాలిడేటెడ్ విధానంలో చెల్లిస్తారు.

**వయసు:** ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు జనవరి 1, 2018 నాటికి 18 - 28 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. అంటే జనవరి 2, 1990 కంటే ముందు, జనవరి 1, 2000 తర్వాత జన్మించినవాళ్లు అనర్హులు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసు పరిమితిలో సడలింపులు వర్తిస్తాయి.

### ఎంపిక ప్రక్రియ

రాతపరీక్ష/ గ్రూప్ డిస్కషన్/ పర్సనల్ ఇంటర్వ్యూ/ మెడికల్ టెస్ట్ ద్వారా. ఎగ్జిక్యూటివ్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారికి మూడంచెల్లో నియామకాలు చేపడతారు. ముందుగా కంప్యూటర్ బేస్డ్ టెస్టు (రెండు పేపర్లు) నిర్వహిస్తారు. అందులో అర్హత సాధించినవారికి గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇందులోనూ ఉత్తీర్ణత సాధిస్తే మెడికల్ పరీక్షల అనంతరం ఉద్యోగంలోకి తీసుకుంటారు. నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నవారికి కంప్యూటర్ బేస్డ్ టెస్టు (రెండు పేపర్లు) నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి విధుల్లోకి తీసుకుంటారు. మెయింటెయినర్ పోస్టులకు మాత్రం కంప్యూటర్ బేస్డ్ పరీక్ష ఒక పేపర్‌లో మాత్రమే నిర్వహిస్తారు. అనంతరం మెడికల్ టెస్టులు నిర్వహించి ఉద్యోగానికి ఎంపిక చేస్తారు. నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు ఉండవు.

### కంప్యూటర్ బేస్డ్ టెస్టు (సీబీటీ)

ఇందులో పేపర్-1లో జనరల్ అవేర్‌నెస్, జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లతో పాటు సంబంధిత ట్రేడ్ (అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న విభాగం) నుంచి మొత్తం 120 ప్రశ్నలు వస్తాయి. అన్ని ప్రశ్నలకూ సమాన మార్కులు కేటాయించారు. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమంలో బహుళైచ్ఛిక విధానంలో ఉంటుంది. పేపర్-2లో జనరల్ ఇంగ్లిష్ నుంచి మొత్తం 60 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో అభ్యర్థి ఆంగ్లభాషా నైపుణ్యాన్ని పరీక్షిస్తారు. అన్ని ప్రశ్నలకూ సమాన మార్కులు కేటాయించారు. పరీక్ష వ్యవధి 45 నిమిషాలు. రెండు పేపర్లలోనూ రుణాత్మక మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకు 1/3 వంతు చొప్పున మార్కులు తగ్గిస్తారు. మెయింటెయినర్ పోస్టులకు మాత్రం పేపర్‌లో జనరల్ అవేర్‌నెస్, జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్, జనరల్ ఇంగ్లిష్, సంబంధిత ట్రేడ్‌లో ప్రశ్నలు వస్తాయి. వీరికి పేపర్-2 వర్తించదు. అభ్యర్థులు పేపర్-1, పేపర్-2ల్లో విడిగా అర్హత సాధించాలి. మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన తర్వాతి దశకు ఎంపిక చేస్తారు. విధుల్లో చేరినవాళ్లు రెండేళ్లపాటు ప్రొబేషన్‌లో కొనసాగుతారు. డీఏ, హెచ్ఆర్ఏ చెల్లిస్తారు. కాంట్రాక్ట్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఎంపికైనవారు నాలుగేళ్లపాటు విధుల్లో కొనసాగుతారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో **చివరి తేదీ:** 26.02.2018.
**ఫీజు:** ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు రూ. 250. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ. 500.
**పరీక్ష తేదీలు:** తర్వాత ప్రకటిస్తారు.
**వెబ్‌సైట్:** http://delhimetrorail.com


మార్కెట్‌లో అత్యధికంగా సేల్స్ అవుతున్న బుక్స్
TS-TRT AP-TET
WORK BOOKS & TOP 15 MODEL PAPERS AVAILABLE
TET PAPER-III ENGLISH TELUGU
YES&YES PUBLICATIONS
✆ 99850 89822


## లైబ్రరీ

కాంపిటీటివ్, అకడమిక్, ఎంట్రన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్లోకి విడుదలైన పుస్తకాల వివరాలు...




1) ఏపీ టెట్ పేపర్-1 వాల్యూమ్-1 (శిశువికాసం-అధ్యాపనం, తెలుగు, ఇంగ్లిష్), పేజీలు: 848, ధర: రూ. 449

2) ఏపీ టెట్ పేపర్-1 వాల్యూమ్-2 (గణితం, పరిసరాల విజ్ఞానం - కంటెంట్, మెథడాలజీ), పేజీలు: 608, ధర: రూ. 349

3) ఏపీ టెట్ పేపర్-2 వ్యాల్యూమ్-1 (శిశు వికాసం-అధ్యాపనం, తెలుగు, ఇంగ్లిష్), పేజీలు: 864, ధర: రూ. 459

4) ఏపీ టెట్ పేపర్-2 వాల్యూమ్-2 (మ్యాథమేటిక్స్ అండ్ సైన్స్ -కంటెంట్, మెథడాలజీ), పేజీలు: 1264, ధర: రూ. 599

**ప్రచురణ:** విజేత కాంపిటీషన్స్

### జవహర్ నవోదయ




● ఆరోతరగతి జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షా దర్శిని (2005 నుంచి 2017 వరకు జరిగిన పరీక్షల పేపర్లు జవాబులతో)

● సమాధానాలతో సహా అయిదు సెట్ల ప్రాక్టీస్ పేపర్ల అనుబంధం ఉచితం.
ధర: రూ. 189

**ప్రచురణ:** వీజీఎస్ బుక్ లింక్స్